క్లుప్తంగా

మా నమ్మకం నువ్వే జగన్‌పై విస్తృత ప్రచారం



రాజవొమ్మంగిలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు ప్రచారం

రాజవొమ్మంగి : మండల కేంద్రం రాజవొమ్మంగిలో మంగళవారం పలువురు స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, గృహ సారథులు మా నమ్మకం నీవే జగనన్న కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్ళి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందరికి సక్రమంగా అందాయా అని ఆరా తీశారు. వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంపై అవగాహన కల్పించారు. గత ప్రభుత్వ పని తీరు, ప్రస్తుత వైఎస్సార్‌సీపీ పాలన ఏ విధంగా ఉందని ప్రశ్నిస్తూ ప్రజలిచ్చిన సమాధానాలను పరిగణనలోకి తీసుకున్నారు. మాజీ ఉప సర్పంచ్ బంటుపల్లి చంద్రరావు, స్థానికులు పల్లా సత్యనారాయణ, నానిశెట్టి రాము తదితరులు పాల్గొన్నారు.

వేగంగా అభివృద్ధి పనులు



పనులు ప్రారంభిస్తున్న సర్పంచ్

గూడెంకొత్తవీధి : మండలంలో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని గూడెం సర్పంచ్ కొర్రా సుభద్ర తెలిపారు. ఆమె మంగళవారం పంచాయతీలో నూతల గ్రామానికి మంజూరైన రూ.నాలుగు లక్షల సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అనే పంచాయతీల్లో పనులు జరుగుతున్నాయన్నారు. ఎంపీటీసీలు రాజులమ్మ, రాజేశ్వరి, కో ఆప్షన్ సభ్యులు దావూద్, మైనారిటీ ఉపాధ్యక్షుడు మాజిద్, వైఎస్సార్‌సీపీ యూత్ అధ్యక్షుడు అరుణ్, కృప తదితరులు పాల్గొన్నారు.

తపాలా జీవిత బీమాపై అవగాహన ర్యాలీ



అడ్డతీగలలో అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న తపాలాశాఖ సిబ్బంది

అడ్డతీగల : తపాల జీవిత బీమాపై ఆ శాఖ అధికారులు, సిబ్బంది అడ్డతీగలలోని వారపు సంతలో మంగళవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఐపీవో నాయుడు, ఎంవో స్వామీజీ, ఎస్‌పీఎం స్వామి ఇతర తపాలా సిబ్బంది స్థానిక సబ్ పోస్టాఫీస్ నుంచి అడ్డతీగలలోని ప్రధాన వీధుల గుండా అవగాహన ర్యాలీ నిర్వహించారు. ముఖ్యంగా తపాలాశాఖ కల్పిస్తున్న ఏడాదికి రూ.399 చెల్లిస్తే కుటుంబ యజమాని ప్రమాదవశాత్తు మరణిస్తే లభించే రూ.10 లక్షల ప్రమాద బీమా గురించి అవగాహన కల్పించారు. 18 నుంచి 65 ఏళ్ల లోపు వారందరూ ఈ బీమా కట్టుకోవచ్చన్నారు.

ఏపీపీఎఫ్ మండల కమిటీ ఎన్నిక



ప్రమాణ స్వీకారం చేస్తున్న ఏపీపీఫ్ సభ్యులు

హుకుంపేట : స్థానిక ఉపాధ్యాయ సంఘం ఏపీపీఎఫ్ మండల కమిటీ ఎన్నిక మంగళవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల వద్ద నిర్వహించారు. ఈ ఎన్నికలు ఏపీపీఎఫ్ జిల్లా నాయకులు చిన్నారావు, ఎల్‌వీ దొర ఆధ్వర్యంలో నిర్వహించారు. మండల గౌరవ అధ్యక్షుడిగా మోదకొండ, అధ్యక్షుడిగా మోస్య సత్యారావు, ఉపాధ్యక్షులుగా కుడేలి వెంకటేస్వరరావు, భాస్కరరావు, విశ్వేశ్వరరావు, మహిళా అధ్యక్షురాలిగా పార్వతమ్మ, ప్రధాన కార్యదర్శిగా కన్నారావు, అనిల్‌కుమార్, కుమారి, ట్రెజరర్లుగా ఆనందరావు, నీలకంఠం ఎన్నికయ్యారు. అనంతరం నూతన కార్యవర్గ సభ్యులతో ప్రమాణం చేయించారు.

నేటి పిల్లలే భావి భారత రూపకర్తలు

ఊరూరా ఘనంగా బాలల దినోత్సవం

‘నేటి పిల్లలే రేపటి భారతదేశ రూపకర్తలు. వారిని మనం పెంచే విధానమే దేశ భవిష్యత్తును నిర్దేశిస్తుంది’అన్న చాచా నెహ్రూ మాటలు నిత్య స్మరణీయం. నెహ్రూ జయంతి సందర్భంగా ఊరూరా బాలల దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థల్లో పిల్లల ఆటపాటలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

సాక్షి, పాడేరు: భారతదేశ తొలిప్రధాని స్వర్గీయ పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి, బాలల దినోత్సవాన్ని మంగళవారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. జిల్లాలోని అన్ని మండలాల గ్రంథాలయాలు, పాఠశాలల్లో పండిట్ నెహ్రూ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. గ్రంథాలయాల్లో వారోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. పాడేరుకు సంబంధించి స్థానిక గ్రంథాలయంలో లోచలిపుట్టు ఆశ్రమ పాఠశాల హెచ్‌ఎం ప్రసాద్, గ్రంథాలయాధికారి సత్యవతిలు నెహ్రూ చిత్రపటం వద్ద జ్యోతి ప్రజ్వలన చేశారు. పాడేరు కేజీబీవీ పాఠశాలతో పాటు అన్ని విద్యాలయాల్లో పండిట్ నెహ్రూ జయంతి, బాలల దినోత్సవ సందడి నెలకొంది. బాలబాలికలకు పలు పోటీలను నిర్వహించి, విజేతలకు బహుమతులు అందించారు.

ముంచంగిపుట్టు: భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ జయంతి పురస్కరించుకుని ముంచంగిపుట్టు మండలంలోని పలు పాఠశాలల్లో మంగళవారం బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేసి, విద్యార్థుల్లో దాగివున్న ప్రతిభను వారి ముందు ప్రదర్శించి ఆకట్టుకున్నారు. అంతకుముందు నెహ్రూ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మిఠాయిలు, చాక్లెట్లు, బిస్కెట్లు పంచిపెట్టారు.

డుంబ్రిగుడ: మండలంలోని కించుమండ పంచాయతీ కొసోంగుడ ఎంపీపీ పాఠశాలలో బాలల దినోత్సవం సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.



పాడేరు కేజీబీవీలో..

హుకుంపేట: మండల కేంద్రంలోని స్థానిక గ్రంథాలయంలో గ్రంథాలయాధికారి వి.మానస ఆధ్వర్యంలో బాలల దినోత్సవం ఘనంగా జరిగింది. స్థానిక సర్పంచ్ సమిడ వెంకటపూర్ణిమ పాల్గొని నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.

పెదబయలు: నెహ్రూ జయంతి సందర్భంగా మండలంలో బాలల దినోత్సవం ఘనంగా జరిగింది. ముంచంగిపుట్టు, పెదబయలు ఏకలవ్య, గురుకుల పాఠశాలల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కేశవరావు, శంకర్‌రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చింతపల్లిరూరల్: చింతపల్లిలోని పలు పాఠశాలలో మంగళవారం బాలల దినోత్సవ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా చేయూత వారియర్స్ ట్రస్ట్ అధ్యక్షుడు దూనబోయిన రమణ ఆధ్వర్యంలో స్థానిక బాలసదనం హాస్టల్లో 53 మంది విద్యార్థులకు రగ్గులు పంపిణీ చేశారు. అంతర్ల అంగన్‌వాడీ కేంద్రంలో నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుడు ఉగ్రంగి గిరి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ విజయకుమారి, ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

రావొమ్మంగి: మండలంలోని బోర్నగూడెం ఆశ్రమోన్నత పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, స్థానిక బాలికల గురుకుల పాఠశాలలో హెచ్‌ఎం ఎజ్రాశాస్త్రి, గోపాలకృష్ణ, ప్రిన్సిపాల్ సుబ్రహ్మణ్యంల ఆధ్వర్యంలో బాలల దినోత్సవ కార్యక్రమాలు సందడిగా సాగాయి.

వై.రామవరం: మండలంలోని పనసలపాలెం గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలలో హెచ్‌ఎం అప్పలనాయుడు ఆధ్వర్యంలో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.



న్యాయ విజ్ఞాన సదస్సులో మాట్లాడుతున్న న్యాయమూర్తి ప్రవీర్ బాంజ్ డియో

రంపచోడవరం: బాలల దినోత్సవం సందర్భంగా రంపచోడవరం భవిత కేంద్రంలో మంగళవారం ప్రత్యేక అవసరాల విద్యార్థులకు ఏఎంసీ డైరెక్టర్ దూడా స్మిత్ నోట్‌బుక్స్, పలకలు, డ్రైఫ్రూట్స్ అందించారు.

పుస్తక జ్ఞానాన్ని ప్రతి ఒక్కరు అలవరుచుకోవాలి

రంపచోడవరం: పుస్తక జ్ఞానాన్ని ప్రతీ ఒక్కరూ అలవరుచుకోవాలని సర్పంచ్ మంగా బొజ్జయ్య అన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో బాలల దినోత్సవం పురస్కరించుకుని స్థానిక గ్రంథాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. వైస్ ఎంపీపీ కొమ్మిశెట్టి బాలకృష్ణ, ఎంపీటీసీ ఉలవల లక్ష్మీ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ జల్లేపల్లి రామన్నదొర. జేసీఎస్ మండల కన్వీనర్ పండా రామకృష్ణదొర, సచివాలయ కన్వీనర్ తుపాటి రాజారావు, గ్రంథాలయ సెక్రటరీ పండా లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

డుంబ్రిగుడ శాఖా గ్రంథాలయంలో..

డుంబ్రిగుడ: మండల కేంద్రంలోని శాఖా గ్రంథాలయంలో సర్పంచ్ వెంకటరావు చేతుల మీదుగా జెండా ఆవిష్కరించి గ్రంథాలయ వారోత్సవాలను ప్రారంభించారు. అనంతరం బాలల దినోత్సవ



సదస్సులో మాట్లాడుతున్న సర్పంచ్ బొజ్జయ్య



వై.రామవరం, పనసలపాలెం ఆశ్రమ పాఠశాలలో..

వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ శ్రీరాములు, సుబ్బారావు, గ్రంథాలయ అధికారి శెట్టి సునీత తదితరులు పాల్గొన్నారు.

గంగవరం గ్రంథాలయంలో..

గంగవరం : విజ్ఞాన నిలయాలుగా గ్రంథాలయాలు నిలుస్తున్నాయని, విద్యార్థులు, యువకులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ పల్లాల కృష్ణారెడ్డి సూచించారు. స్థానిక శాఖా గ్రంథాలయంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ప్రారంభించి ప్రసంగించారు. స్థానిక సర్పంచ్ కలుముల అక్కమ్మ, గ్రంథాలయాధికారి గంగాభవానీ, పాఠశాల హెచ్‌ఎం చిన్నారెడ్డి, పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహనతో సన్మార్గంలో నడవాలి

అడ్డతీగల: చట్టాలపై అవగాహన పెంపొందించుకుని విద్యార్థులు సన్మార్గంలో నడవాలని అడ్డతీగల జ్యూడీషియల్ ఫస్ట్‌క్లాస్ కోర్టు న్యాయమూర్తి ప్రవీర్ బాంజ్ డియో అన్నారు. బాలల దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాలను మంగళవారం న్యాయమూర్తి సందర్శించారు. ఆశ్రమ పాఠశాలలో వంటశాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కె.ఎస్.వి. రమణ, డి.శ్రీధర్,గౌరీశంకర్ తదితరులు పాల్గొన్నారు.



బోర్నగూడెం గిరిజన సంక్షేమ ఆశ్రమోన్నత పాఠశాలలో..



కొసోంగుడ పాఠశాలలో ...

వె.రామవరంలో..

వై.రామవరం: మండల కేంద్రంలో గ్రంథాలయ వారోత్సవాలను లైబ్రేరియన్ సత్యవతి అధ్యక్షతన ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఈశ్వరకృప, జెడ్పీ హైస్కూల్ హెచ్‌ఎంలు ప్రారంభించారు. బాలల దినోత్సవంలో భాగంగా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గ్రంథాలయాల ప్రయోజనాలను తెలిపారు.

కూనవరంలో..

కూనవరం: మండల కేంద్రంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ చిరిగిన చొక్కా తొడుగుకున్నా పర్వాలేదు, మంచి పుస్తకం కొనుక్కోవడం మరవొద్దన్న కందుకూరి వీరేశలింగం పంతులు చెప్పిన మాటలను విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. అనంతరం లైబ్రేరియన్ గోవిందరాజులు మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి గ్రంథాలయ వారోత్సవాల ముగింపు వేడుకల వరకు పాల్గొని, వారికి నిర్వహించే ఆట పాటలు, వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో పాల్గొని ప్రతిభ చాటాలన్నారు. కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ కొమ్మాని అనంత లక్ష్మి, మేరుకులం రాష్ట్ర డైరెక్టర్ దీకొండ గంగాధర్, జేసీఎస్ ఇన్‌చార్జి ఆవుల మరియాదాస్, నోముల సత్యనారాయణ, సూర్యచంద్రరావు, డాక్టర్ వెంకయ్య పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే సంక్షేమం



గెమ్మెలి సచివాలయంలో సంక్షేమ పథకాల బోర్డును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి

జి.మాడుగుల : వినూత్న పాలన, నూతన సంస్కరణలతో పేదల జీవితాల్లో వెలుగులు నింపారు కాబట్టే ఆంధ్రప్రదేశ్‌కు మళ్లీ జగనే ముఖ్యమంత్రి కావాలని ప్రజలంతా కోరుతున్నారని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి తెలిపారు. మండలంలో గెమ్మెలి సచివాలయంలో మంగళవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. సంక్షేమ పథకాల బోర్డును, జెండాను ఆవిష్కరించారు. పల్లెనిద్ర చేశారు. గ్రామంలో గల పెద్దలతో కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. వైఎస్సార్‌సీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షురాలు, జెడ్పీటీసీ డాక్టర్ మత్స్యరాస వెంకటలక్ష్మి, వైస్ ఎంపీపీ కె. సత్యనారాయణ, సర్పంచ్ సీదరి కొండబాబు, పార్టీ మండల అధ్యక్షుడు ఎస్. మత్స్యకొండంనాయుడు, జేసీఎస్ మండల కన్వీనర్ ఎల్. కళ్యాణం, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు ఎస్. రామకృష్ణ, సర్పంచ్‌లు కిముడు రాంబాబు, లసంగి మాలన్న, వెంకటరమణ, ఎంపీటీసీలు మత్స్యరాస విజయకుమారి, గబ్బాడి సన్యాసిదొర, కూడా చిన్నారావు, వైస్ సర్పంచ్ మురళి, సచివాలయ కన్వీనర్లు సూర్యప్రకాష్‌నాయుడు, బాలయ్యపడాల్, కొండబాబు, అప్పలనాయుడు, కల్యాణ్‌నాయుడు, సింహాచలం నాయుడు, రామారావు, భాస్కరరావు పాల్గొన్నారు.

బొర్రా సచివాలయం పరిధిలో..

అనంతగిరి : వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో గ్రామాల అభివృద్ధికి బాటలు పడుతున్నాయని పార్టీ మండల అధ్యక్షుడు రెగబోయిన స్వామి అన్నారు. మండలంలో గల బొర్రా సచివాలయం పరిధిలోని కొనపురం, కరాయిగూడ, బొర్రా గ్రామాల్లో మంగళవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. కొనపురం సర్పంచ్ అప్పలమ్మ, జేసీఎస్ కన్వీనర్ నవీన్, చిలకలగెడ్డ ఎంపీటీసీ మీతుల, నేతలు గంగులు, దానియేలు, డొంబు, రఘునాథ్ పాల్గొన్నారు.

సీఎం జగన్ నాయకత్వంతోనే రాష్ట్రాభివృద్ధి

సాక్షి,పాడేరు: సీఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ సతక బుల్లిబాబు అన్నారు. తుంపాడ సచివాలయం పరిధిలోని తుంపాడ, గెడ్డంపుట్టు, రాములపుట్టు గ్రామాల్లో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ముందుగా తుంపాడలో వైఎస్సార్‌సీపీ జెండాను ట్రైకార్ చైర్మన్ బుల్లిబాబు, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి సీదరి మంగ్లన్నదొర, మండల అధ్యక్షుడు సీదరి రాంబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ కూతంగి సూరిబాబు, ఇతర నేతలు ఆవిష్కరించారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో అమలైన సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును తుంపాడ సచివాలయంలో ప్రదర్శించారు. అనంతరం గృహసారథులు,



గెమ్మెలి సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి

వలంటీర్లతో సమావేశం నిర్వహించారు. వై ఏపీ నీడ్స్ జగన్‌పై గ్రామాలలో విస్తృత ప్రచారం చేయాలని బుల్లిబాబు ఇతర నేతలు కోరారు. తుంపాడ, గెడ్డంపుట్టు, రాములపుట్టు గ్రామాల్లో ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమం నిర్వహించారు. నేతలు ఈ గ్రామాల్లో పల్లెనిద్ర చేశారు. సర్పంచ్ గబ్బాడ చిట్టిబాబు, వంతాల రాంబాబు, ఎంపీటీసీ కుంతూరు నరసింహమూర్తి, సచివాలయాల మండల కన్వీనర్ పలాసి కోటిబాబు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గబ్బాడ రాజారావు, నాయకులు గల్లోంగి లక్ష్మీకొండమ్మ, మినుముల కన్నాపాత్రుడు, పాంగి సింహాద్రి, పాంగి నవీన్, సాంబాబు, కూడ శివకేశవ, తామర నారాయణ, పి.వెంకటనారాయణ,సింహాచలం పాల్గొన్నారు.

పెదగూడ పంచాయతీలో..

ముంచంగిపుట్టు : నాలుగున్నరేళ్ల పాలనలో ప్రజలకు మంచి చేసిన జగనన్న రాష్ట్రానికి మరో మారు ముఖ్యమంత్రిగా చాలా అవసరం అని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పాంగి మల్లికార్జున్ అన్నారు. మండలంలో గల పెదగూడ పంచాయతీ కేంద్రంలో మంగళవారం ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల బోర్డు, పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం రాత్రి పెదగూడ పంచాయతీ కేంద్రంలో పల్లె నిద్ర చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సీతమ్మ, సర్పంచ్ బాబూరావు, ఎంపీటీసీ గణపతి, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి జగబంధు, మండల వైఎస్సార్‌సీపీ నేతలు జయదేవ్, కొండలరావు, దాసు, తిరుపతి పాల్గొన్నారు.

బంగారంపేటలో..

కొయ్యూరు: బంగారంపేటలో మంగళవారం ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీపీ బడుగు రమేష్ మాట్లాడుతూ ఈ నాలుగున్నర సంవత్సరాల కాలంలో చేసిన మేలును వివరించారు. మండల పార్టీ అధ్యక్షుడు జల్లి బాబులు, సచివాలయ మండల కన్వీనర్ బండి సుధాకర్, సీనియర్ నాయకులు



చట్టి సచివాలయంలో అభివృద్ధి వివరాల పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ప్రజా ప్రతినిధులు



బొర్రాలో పథకాలపై అవగాహన కల్పిస్తున్న స్వామి, నేతలు

గాడి సత్యనారాయణ, దొనూరు ఎంపీటీసీ బి. అప్పారావు, ఎగ్జిక్యూటివ్ సభ్యులు గంగాధర్, సర్పంచ్ చంద్రరావు పాల్గొన్నారు.

చట్టి గ్రామ సచివాలయంలో ..

చింతూరు: ఎలాంటి ఆటంకాలు ఎదురైనా నిరంతరాయంగా రాష్ట్రంలో సంక్షేమ పథకాల అమలు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి మాత్రమే సాధ్యమని ఎస్టీ కమీషన్ సభ్యుడు చిచ్చడి మురళి అన్నారు. మండలంలోని చట్టి గ్రామ సచివాలయంలో మంగళవారం ‘ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే’కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ సవలం అమల, వైస్ ఎంపీపీ యడమ అర్జున్, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ యగముంటి రామలింగారెడ్డి, నాయకులు రామయ్య, రాంబాబు, నాగరాజు, వీరయ్య, జీక్రియా, రాంప్రసాద్, ఖాదర్‌షరీఫ్, ఈవోపీఆర్డీ శ్రీనివాస్, కార్యదర్శి రఘు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

జగనన్న పాలనలోనే పేదలకు మేలు..

హుకుంపేట : సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలనలోనే పేదలకు మేలు జరుగుతోందని జెడ్పీటీసీ సభ్యుడు రేగం మత్యలింగం అన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే, పల్లెకు పోదాం కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం మండలంలోని బాకూరులో స్థానిక నాయకులతో కలిసి పర్యటించారు. ఈ నేపథ్యంలో సచివాలయంలో సంక్షేమ పథకాల బోర్డునును, పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గెమ్మెలి కొండబాబు, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పాంగి సింహాచలం, జేసీఎస్ మండల ఇన్‌చార్జి కె.రామకృష్ణ, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కొండలరావు, కన్వీనర్లు బాకురు సదాశివరాజు, ఈశ్వరరావు, కొండలరావు, నాయకులు మత్యరాజు, జయరామ్, సింహాచలం, రాజారావు తదితరులు పాల్గొన్నారు.

గోమంగిలో..

పెదబయలు: మండలంలోని గోమంగి గ్రామ సచివాలయం పరిధిలోని గోమంగి, సరియాపల్లి, కుమ్మరివీధి, పంగళం గ్రామాల్లో మంగళవారం ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు.



కొత్తాడలో ఇంటింటా పర్యటించి పథకాల గురించి వివరిస్తున్న ప్రజా ప్రతినిధులు



తుంపాడలో వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరిస్తున్న రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ సతక బుల్లిబాబు

మధ్యాహ్నం 3 గంటలకు కుమ్మరివీధి గ్రామ సచివాలయంలో సంక్షేమ పథకాల డిజిటల్ బోర్డును స్థానిక వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి జర్సింగి సూర్యనారాయణ, యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి చెట్టి వినయ్ ఆవిష్కరించారు.అనంతరం గోమంగి కూడలిలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సల్లంగి ఉమామహేశ్వరరావు, ఎంపీపీ బొండా వరహాలమ్మ, జెడ్పీటీసీ సభ్యుడు కూడ బొంజుబాబు, మండల పార్టీ అధ్యక్షుడు వంతాల ఆనందరావు, వైస్‌ఎంపీపీ కొర్రారాజు బాబు, మాజీ జెడ్పీటీసీలు జర్సింగి గంగాభవాని, కొంటా సూర్యనారాయణ, సర్పంచ్ కాతారి సురేష్‌కుమార్, నాయకులు పాంగి సింహాచలం, ఆర్. ధనలక్ష్మి, వంతాల అప్పారావు, గంపరాయి అజయ్‌కుమార్, పద్మనాభం, అనిత, బాలరాజు, సత్తిబాబు, మత్యకొండబాబు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

లంబసింగిలో..

చింతపల్లిరూరల్: మండలంలోని లంబసింగిలో మంగళవారం ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే, నూతిబంద గ్రామంలో పల్లె నిద్ర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జెండా అవిష్కరించి, కరపత్రాలు విడుదల చేశారు. అనంతరం గిరిజనులకు జగనే మరల ఎందుకు కావాలి అన్న అంశంపై అవగాహన కల్పించారు. ఎంపీపీ అనూషదేవి, మండల అధ్యక్షుడు మోరిరవి, లంబసింగి సర్పంచ్ శాంతి కుమారి, ఎంపీటీసీ నాగమణి, పార్టీ నాయకులు రఘునాథ్, ట్రైకార్ డైరెక్టర్ లోవరాజు, జిల్లా కార్యదర్శి గణబాబు పాల్గొన్నారు.

దేవీపట్నంలో..

చిన రమణయ్య పేట సచివాలయం పరిధిలో నగళ్లపల్లి, సీతారాం కాలనీలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ కుంజం మురళి, జెడ్పీటీసీ శిరసం సత్యవేణి, సర్పంచ్ దుర్గ, నాయకులు కట్టా సత్యనారాయణ, కందుల బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

కొత్తాడలో..

గంగవరం: కొత్తాడ సచివాలయంలో సర్పంచ్ కామరాజుదొర ఆధ్వర్యంలో పల్లెకు పోదాం జగనన్న కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీపీ పల్లాల కృష్ణారెడ్డి, జెడ్పీటీసీ బేబీరత్నం, వైస్ ఎంపీపీ గంగాదేవి, సర్పంచ్‌లు రమణమ్మ, శివదొర, కోఆప్షన్ సభ్యుడు కెఎస్.ప్రభాకర్, డీసీసీబీ మాజీ డైరెక్టర్ యెజ్జు వెంకటేశ్వరరావు తదితరులు ప్రసంగించారు. కొత్తాడ సచివాల యంలో ఏర్పాటు చేసిన డిజిటల్ బోర్డును ఆవిష్కరించారు. అనంతరం కొత్తా డ సచివాలయం భవ నం వద్ద పార్టీ జెండాను ఆవిష్కరించి కొత్తాడలో ఇంటింటా పర్యటించారు.

ఘనంగా శబరి దుర్గాంబ సంగమేశ్వర స్వామి తిరువీధి

కూనవరం: కార్తీకమాసం ప్రారంభం సందర్భంగా మండల కేంద్రంలో శబరి దుర్గాంబ సంగమేశ్వర స్వామి వారి ఆలయం మంగళవారం భక్తులతో కిటకిట లాండింది. తెల్లవారు జామున భక్తులు శబరి, గోదావరి నదుల సంగమ తీరంలో పుణ్యస్నానాలు ఆచరించి శివాలయంలో ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారిని మేళతాళాలు, మంగళ వాయిద్యాల నడుమ తిరువీధి నిర్వహించారు. శబరి, గోదావరి సంగమ స్థలిలో త్రిశూలస్నానం చేయించారు. అనంతరం పురోహితులు సుబ్రహ్మణ్యేశ్వర శర్మ ఆధ్వర్యంలో పంచామృతా భిషేకాలు, రుద్రాభిషేకాలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు చదలవాడ ప్రతాప్, దర్జిపాటి రాంబాబు, అయ్యప్ప స్వాములు, తదితర భక్తులు పాల్గొన్నారు.

కాఫీ రైతులకు గరిష్ట ధర కల్పిస్తాం

చింతపల్లి రూరల్: గిరిజన కాఫీ రైతులకు గరిష్ట ధర కల్పించి వారిని ఆర్థికంగా బలపరచడమే ది విశాఖ ఏజెన్సీ గిరిజన కాఫీ ఉత్పత్తిదారుల పరస్పర సహాయ సంఘం(మాక్స్) ముఖ్య ఉద్దేశమని ఉద్యానశాఖ అధికారి కోరాబు అరుణకుమారి అన్నారు. మండలంలోని కడుగుల గ్రామంలో కాఫీ పండ్ల సేకరణపై గిరిజన కాఫీ రైతులకు మంగళవారం ఆమె అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాఫీ రైతులకు గతేడాది గరిష్ట ధర రూ.36, బోనస్‌గా రూ.8 అందించారన్నారు. ఈ ఏడాది బోనస్ లేకుండా గిట్టుబాటు ధర రూ.43గా పాడేరు ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్ నిర్ణయించారన్నారు. తద్వారా రైతులకు ఒక్కసారిగా వారి బ్యాంక్ ఖాతాలో డబ్బు జమవుతుందన్నారు. ప్రస్తుతానికి చింతపల్లి కాఫీ పల్పింగ్ యూనిట్ వద్ద 225 టన్నులు పార్చిమెంట్ చేశామన్నారు. రైతులు కాఫీ పండ్లను మాత్రమే తోటల నుంచి కోయాలని సూచించారు.

చంటిబాబు కుటుంబానికి పరామర్శ



అధికారులతో ఫోన్‌లో మాట్లాడుతున్న ఎంపీపీ రమేష్

కొయ్యూరు: అనారోగ్యంతో మృతి చెందిన లింగేటి చంటిబాబు కుటుంబానికి అండగా ఉంటామని ఎంపీపీ బడుగు రమేష్ హామీ ఇచ్చారు. కొద్దిరోజుల కిందట రత్నంపేటకు చెందిన చంటిబాబు మరణించారు. ఎంపీపీ మంగళవారం ఆ కుటుంబాన్ని పరామర్శించారు. చంటిబాబు కుటుంబాన్ని ఆదుకోవాలని అధికారులను కోరారు. వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు జల్లి బాబులు,సచివాలయ కన్వీనర్ బండి సుధాకర్, స్థానికులు పాటి శేఖర్, మాజీ సర్పంచ్ గంగరాజు పాల్గొన్నారు.

రగ్గుల పంపిణీ

కొయ్యూరు: తండ్రి వర్ధంతి సందర్భంగా ఓ యువకుడు 200 పైగా రగ్గులు పంపిణీ చేశాడు. కొండగోకిరి గ్రామాన్ని దత్తత తీసుకున్న మురళీకృష్ణ తన తండ్రి మొదటి వర్ధంతి సందర్భంగా మంగళవారం గ్రామంలో రగ్గులు పంపిణీ చేశాడు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు రేగటి ముసిలినాయుడు, గొలుగొండ మండల బీజేపీ అధ్యక్షుడు గౌరినాయుడు, కొయ్యూరు మండల బీజేపీ అధ్యక్షుడు అప్పలరాజు, నర్సీపట్నం అధ్యక్షుడు వెలగా జగన్నాథం, కినపర్తి సర్పంచ్ రీముల శ్రీను, లోకుల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

గడప గడపలో సంక్షేమం

ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి

అడ్డతీగల: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో గడప గడపకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి తెలిపారు. అడ్డతీగల మండలం డి.రామవరం సచివాలయం పరిధిలోని అనుకులపాలెం, వీరంపాలెం, డి.కొత్తూరు, డి.అమ్మపేట గ్రామాల్లో మంగళవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే.. ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. నాడు–నేడు పథకంలో పాఠశాలల్లో మౌలిక సౌకర్యాలు అందుబాటులోకి



అనుకులపాలెంలో బ్రోచర్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే ధనలక్ష్మి

తీసుకురావడంతో పాటు విద్యారంగంలో విప్లవాత్మకమైన మార్పులు తెచ్చారన్నారు. రాష్ట్ర రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ బత్తుల సత్యనారాయణ, ఎంపీపీ బొడ్డపాటి రాఘవ తదితరులు పాల్గొన్నారు.డి.రామవరంలో ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలి కార్యక్రమాన్ని నిర్వహించారు.